
నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
26 అక్టోబర్
2023
పేజీలు 8
గుంటూరు పల్నాడు



# మిర్చి రైతుల గగ్గోలు..!

## తెగుళ్ళతో అవస్థలు

మిర్చి రైతులు ఈ ఏడాది పంటను కాపాడుకోలేక తీవ్ర అవస్థల పాలవుతున్నారు. సాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. ఎకరం మిర్చి పంట తడుపుకోవాలంటే రూ.17 వేల నుంచి రూ.20 వేలు ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మిర్చి పంటను ముందు లేని విధంగా తెగుళ్లు ఆవహించాయి. వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఈ తెగుళ్లు అదుపులోకి రావడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా నకిలీ పురుగుమందు లు, నకిలీ బయోమందులు విచ్చలవిడిగా మార్కెట్లోకి రావటంతో వీటిని పంటల మీద వాడి రైతులు నిండా మునిగిపోతున్నారు. కొన్నిచోట్ల మిరప పంటను వదిలేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పుడే సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు మిర్చి, పూత , పి ఉన్నప్పుడు సాగు నీటి కోసం ఎన్ని ఇబ్బందులు పడాలోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మిరప రైతులకు మొక్క దశ నుంచే కంటిమీద కునుకు కరవైంది. ఎకరాకు దాదాపు రూ.40 వేల కౌలు చెల్లించి, రూ.50 వేలకు పైగా పెట్టుబడి ఉబ్బెడితే, పంట చేతికి రాకుండానే ఎండుముఖం పడుతోంది..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- ఒక్కో తడికి రూ.20 వేలకు పైగా ఖర్చు
- బెట్ట దెబ్బకు తెగుళ్ల ఉద్ధృతి
- నీటి తడి కోసం తంటాలు
- ఎకరాకు రూ.లక్ష వరకు నష్టం

మిరప రైతులకు మొక్క దశ నుంచే కంటిమీద కునుకు కరవైంది. ఎకరాకు దాదాపు రూ.40 వేల కౌలు చెల్లించి, రూ.50 వేలకు పైగా పెట్టుబడి పెడితే, పంట చేతికి రాకుండానే ఎండుముఖం పడుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పెట్టుబడులూ దక్కే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు. రెండు నెలలుగా సరైన వానల్లేక, కాల్వల్లో నీళ్ల రాక పంట ఎండిపోతోంది. నీటి వనరుల నుంచి కొత్తగా పైపులు వేసుకోవడానికి, ట్యాంకర్లకు సాగుదారులు వేలల్లో వెచ్చిస్తున్నారు. కొందరు బోర్లు, బావుల తవ్వుతున్నారు. బెట్ట పరిస్థితుల కారణంగా తెగుళ్లు ప్రబలి కొన్నిచోట్ల మిరప తోటల్ని వదిలేస్తున్నారు. అయినా, ప్రభుత్వం రైతుల గోడు పట్టించుకోవడం లేదు. మునిపెన్నడూ లేనివిధంగా మిర్చి సాగులో పెట్టుబడు లు గణనీయంగా పెరిగాయి.

**పెరిగిన పెట్టుబడి వ్యయం**

విదేశాలకు ఎగుమతుల కారణంగా మిరప ధరలు ఆశాజనకంగా ఉండటంతో నేడు ఉమ్మడి గుంటూరు జిల్లాలో మిర్చి సాగు ఏటికేడు పెరుగుతోంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో రికార్డు స్థాయిలో ఉమ్మడి జిల్లాలో లక్ష ఎకరాలకుపైగా సాగు మిగతా 3వ పేజీలో



మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే

# సీఎం ధ్యేయం

**జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

అనారోగ్య సమస్యలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించటంతో పాటు, ఇంటిముంగిటకే మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు శ్రీకారం చుట్టారని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి గుంటూరు నగరం ఐపీడీ కాలనిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును పరిశీలించారు. వైద్యశిబిరంలో రిజిస్ట్రేషన్ కౌంటర్, డాక్టర్ కన్సల్టెషన్ గదులు, ల్యాబ్ పరీక్షలు, మందులిచ్చే గదులు, కంటి పరీక్షల విభాగాలను, ఐసీడీఎస్ విభాగం వారు ఏర్పాటు చేసిన పౌష్టికారం స్టాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా మిగతా 3వ పేజీలో

# ఆశల పల్లకిలో ఊగిసలాట..!!

- ఆశల పల్లకిలో యువత
- తర్జనభర్జన పడుతున్న నేతలు
- అంగ, అర్థ బలం ఉన్న నేతల కోసం గాలింపు
- వైకాపా, తెదేపా, జనసేనలు సర్వేలపై సర్వే
- జిల్లాలో జోరుగా చర్చ
- మొదలైన రాజకీయ వేడి

ఎన్నికల వేడి సమీపిస్తున్న కొద్ది ఉమ్మడి గుంటూరు జిల్లాలో రాజకీయం ఆసక్తిగా మారింది. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిచేందుకు వైసీపీ సొంత పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై ఐ ప్యాక్‌తో పాటు వివిధ మార్గాల ద్వారా సమాచారం సేకరిస్తోంది. గత రెండు రోజుల నుంచి ఐప్యాక్టీమ్ జిల్లాలో తన సర్వే ను ముమ్మరం చేసింది. ఇక వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీడీపీ అడుగులు వేస్తోంది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు తరువాత పరిస్థితులు ఎలా ఉన్నాయనే అంశంపై తెలుగుదేశం అంచనా వేస్తోంది.గెలుపు గుర్రాల కోసం అన్వేషణ సాగిస్తోంది. పలు సర్వే సంస్థలు రహస్యంగా చేస్తున్న సర్వే నివేదికలను తెప్పించుకొని పార్టీలు పరిశీలించే పనిలో ఉన్నాయి.. నియోజకవర్గంలో ఎవరికి అనుకూలంగా ఉందో కూడా కొన్ని సర్వేలు చూపించాయి. . ఇది ఎంతవరకు వాస్తవమో చూడాలి. దీంతో పాటు మరికొన్ని సర్వే సంస్థల పేరిట సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. షెడ్యూలు ప్రకారం అయితే 2024లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన లేదని ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే ప్రకటించారు. గతంలో కూడా ఎమ్మెల్యేల సమావేశంలో తేల్చి చెప్పారు. మరో రెండు నెలల గడిస్తే కానీ తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య ఏ ఏ కేటాయింపు జరుగుతుందో దీనిపై ఇరు పార్టీలు భారీ కసరత్తు చేస్తున్నారు .ఇదిలా వుండగా ఎన్నికలకు మరో ఆరు నెలలే గడు ఉండడంతో సిద్ధంగా ఉండాలంటూ టీడీపీ, జనసేన శ్రేణులు సమాయత్తం అవుతున్నాయి. దీంతో 5 నెలల ముందే రాజకీయ వేడి మొదలైంది.. చంద్రబాబు జైల్లో ఉన్నప్పటికీ లోకేష్, జనసేనా ని పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఇప్పుడు ఎన్నికల వ్యూహం నడుస్తోంది.....

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

3 లో



## ఎమ్మెల్యే రోశయ్య సన్మానించిన జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ వెంకట రమణారెడ్డి



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : జేసిఎస్ గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ గా నియమితులైన తుమ్మూరి వెంకటరమణారెడ్డి బుధవారం పార్టీ ఆఫీస్ లో శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్యను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోశయ్య వెంకట రమణారెడ్డిని సన్మానించి అభినందనలు తెలియజేశారు. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైసిపి పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే రోశయ్య, నాయకుల సహకారంతో తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

## క్షయ రోగులకు పౌష్టికాహారం అందజేత



తెనాలిటౌన్,మేజర్ న్యూస్:స్థానిక అంబేద్కర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నందు క్షయ వ్యాధి గ్రస్తులకు బుధవారం ఇన్చార్జ్ మున్సిపల్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్,మెడికల్ హెల్త్ అధికారి డాక్టర్ నిర్మల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెనాలి టీబీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ అనుమానిత క్షయ లక్షణాలు ఉన్న వారి కళ్లే సేకరించి తెనాలి జిల్లా వైద్యశాలకు పంపిస్తున్నామని,క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ మందులు వాడుతున్న క్షయ వ్యాధి గ్రస్తులకు ఎస్బిఐ వారి ఆర్థిక సహాయంతో పౌష్టికాహారం అందజేస్తున్నామన్నారు .కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, ఎంపీహెచ్ఓ చందమల్లి,డీపిఎంఓ శ్యామ్ పాల్గొన్నారు.

## తాడికొండ గ్రామంలో "నిజం గెలవాలి "అనే కార్యక్రమం




తాడికొండ మేజర్ న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలో నారా భువనేశ్వరి గారి "నిజం గెలవాలి "అనే కార్యక్రమానికి సంఘీభావంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘీభావ యాత్ర నిర్వహించారు ఈసందర్భంగా రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్లకోటేశ్వరరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టి తెలుగుదేశం పార్టీని ప్రజలలో పలుచన చేయాలని జగన్ రెడ్డి ఆశించాడని అయితే భువనేశ్వరి గారు "నిజం గెలవాలి" అనే కార్యక్రమంతో ప్రజల్లోకి రావడం అతనికి కంటిమీద కునుకు లేకుండా చేస్తుందని పేర్కొన్నారు నెమ్మదిగానైనా నిజం వెలుగులోకి వస్తుందని చెడు ప్రజలు గుర్తించి జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు ,మహిళలు పాల్గొన్నారు.

## నీటి కోసం అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

దుగ్గిరాల మేజర్ న్యూస్ : మంగళగిరి నియోజక వర్గం దుగ్గిరాల మండలం తో పాటు మరో నాలుగు మండలాల పరిధిలో 26 వేల ఎకరాలలో వరి పంట పండించే రైతులు, పంట పొలాలకు నీరు విడుదల చేయాలంటూ బుధవారం దుగ్గిరాల ఇరిగేషన్ కార్యాలయం ముందు బైటాయించి. పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. నీరు లేక పంట పొలాలు దెబ్బతింటున్నాయని తక్షణమే నీటిని విడుదల చేయాలంటూ అఖిలపక్ష రైతు సంఘాల ఛానల్ పోరాట కమిటీతో పాటు టిడిపి ,జనసేన, సిపిఐ, సిపిఎం నాయకులు రైతులు కలిసి ఇరిగేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి తరలివచ్చిన రైతులు నాయకులు ప్రభుత్వంపై నిప్పులు కక్కుతూ రోడ్డుపై నడుచుకుం



టూ పలు నినాదాలు చేస్తూ ఇరిగేషన్ కార్యాలయం వరకు చేరుకుని ధర్నా నిర్వహించారు. నీటిని విడుదల చేయాలని పంపుసెట్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, పంట పొలాలకు నీరు లేక ఒక్కొక్క రైతు పదివేల రూపాయలు నీటి కోసం ఖర్చు చేస్తూ అప్పుల పాలవుతున్నారని, రైతాంగంపై ప్రభుత్వా నికి ప్రేమ లేదన్నారు. తక్షణమే నీటిని విడుదల చేసి ఐదు మండలాల పరిధిలోని పంట పొలాలను కాపాడా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో కళ్ళం రాజశేఖర్ రెడ్డి, నంది పాటి జోగారావు వాసిరెడ్డి శ్రీనివాస రావు, వెనిగళ్ళ శ్రీ.కృష్ణ ప్రసాద్ గూడూరు వెంకటరావు, తోటకూర సీతారామయ్య జవ్వాది కిరణ్ చంద్, జొన్న శివశంకర్, ఎండి నిజాముద్దీన్ బొంత శివసామిరెడ్డి, పసుపులేటి శ్రీనివాసరావు, ఎం శివ. సాంబిరెడ్డి, జెట్టి బాలరాజు, కే.నాగమల్లేశ్వ రరావు ఆలపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష భరోసా



ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరం లాంటిదని పొన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. పొన్నూరు మండలం కసుకర్రు గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. పొన్నూరు నియోజకవర్గం లో శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజల విశేష స్పందన లభిస్తుంది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో భాగం గా గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్యాంపులలో ప్రైవేట్ ఆసుపత్రుల కంటే మెరుగైన వైద్యం అం దిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అలానే అత్యంత ఖరీదైన మందుల ను కూడా ఉచితంగా పేద రోగులకు పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఆరోగ్య శిబిరాలు, సురక్ష క్యాంపుల్లో ప్రజలకి ఉచితంగా పలు రకాల ఆరోగ్య వైద్య పరీక్షలు , ల్యాబ్ టెస్టులు చేస్తున్నారు. అలానే రోగులకు మెరుగైన చికిత్స అందిస్తూ ఉచితముగా మందులు, కళ్ళజోళ్ళను ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అంద జేశారు. ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమం నకు శ్రీకారం చుట్టిన శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య లను ప్రత్యేకంగా అభినందించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ను, ఎంపీడీవో శ్రీనివాస్, ఆకుల వెంకటేశ్వరరావు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నాగిశెట్టి నరసింహా, కిలారి శివప్రసాద్, మనోహర్, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు, బీసీ నాయకులు దాసరి శివరామ కృష్ణ, పట్టణ నాయకులు గోపిశెట్టి వాసు, ఇస్సాకు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది,గ్రామ వైసీపీ నాయకులు, పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీరు లేక ఎండిపోతున్న పొలాలను పరిశీలించిన టిడిపి రైతు నాయకులు

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : సకాలంలో పొలాలకు నీరు అందక వేసిన పొలాలు బీటలు గా మారి పంట పొలాలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనివల్ల రైతులు తీవ్ర నష్టపోయే ప్రమాదం ఉందని వడ్డిముక్కల ప్రాంత పొలాలను తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక రైతులతో కలిసి పొలాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి వరి సాగు చేస్తుంటే సంబంధిత అధికారులు గానీ, అధికార పార్టీ నాయకులు గానీ సకాలంలో సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కనీసం తమ గోడును వినే అధికారులు గానీ అధికార పార్టీ నాయకులు గానీ లేరని... ఈ



ప్రభుత్వం రైతులకు నీరు ఇవ్వలేమని ముందే చెప్పినట్లయితే వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటను సాగు చేసే వాళ్ళం కాదని... సాగు చేసి ఇలా తీవ్రంగా నష్టపోయే వాళ్ళం కాదని కన్నీటి పర్యంతం విలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబూరావు, చలంశెట్టి సీతారామయ్య, మండల రైతు విభాగ కమిటీ మెంబర్ మల్లంపాటి వాసు, గరిగంటి సాయిబాబు, సుబ్రహ్మణ్యం, వడ్రాణం రాంబాబు, రాధాకృష్ణ, వెంకటేష్, మోపర్తి స్టాలిన్ తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం చేపట్టిన బృహత్తర కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష : కత్తెర సురేష్ కుమార్ వెల్లడి



తుళ్లూరు మేజర్ న్యూస్.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం చేపట్టిన బృహత్తర కార్యక్రమమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు తుళ్లూరు మండలం రాయపూడి లో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందించాలని దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు అనారోగ్యంగా ఉన్న వారిని గుర్తించి వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు చెప్పారు దీనివల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలియజేశారు అందరికీ ప్రభుత్వం ద్వారా సహకారం అందిస్తున్నామని చెప్పారు ఎవరికి ఏం కావాలో వాటిని అందిస్తున్నామన్నారు 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకుని వదిలేసాడు అని చెప్పారు రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని సూచించారు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వైసీపీ వలన సాధ్యమవుతుందన్నారు ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణ ముసాయిదాపై చర్చ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ , జిల్లా రెవిన్యూ అధికారి కే. చంద్ర శేఖర రావు లతో కలసి స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరపున డాక్టర్ తాతా సేవా కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి, ఆంధ్ర ప్రదేశ్, బహుజన సమాజ్ పార్టీ తరపున చిరుతనగండ్ల వాసు , గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఇన్ చార్జ్ , భారతీయ జనతా పార్టీ - రాచుమల్లు భాస్కరరావు, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బిళ్ళా సునీల్, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి , జిల్లా ఆఫీస్ ఇన్ చార్జ్. తెలుగుదేశం పార్టీ పార్టీ తరపున కంచర్ల శివరామయ్య, కార్యాలయ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల సవరణకు సంబందించి ముసాయిదా ఓటర్ల జాబితా 27.10.2023న ప్రచురించడం జరుగుతుందన్నారు. సదరు ముసాయిదా ఓటర్ల జాబితా పై క్లెయిమ్ లు, అభ్యంతరాలను 27.10.2023 నుండి 09.12.2023 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. నవంబర్ 4, 5 తేదీలు, డిసెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక క్యాంపుల ద్వారా క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించబడతా యన్నారు. అందరు రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా సరిచూసుకొని వాటిపై అభ్యంతరములు ఉన్న యెడల సంబంధిత ఈఆర్ఓ లకు తెలియజేయవలసినదిగా తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలితా, గుంటూరు రెవిన్యూ డివిజన్ అధికారి పి. శ్రీకర్, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ (ఇంచార్జ్) శ్రీనివాస్, ఏఈఆర్ఓలు పాల్గొన్నారు.

## మానవ హక్కుల ఉల్లంఘన పై అంబటి రాంబాబు న్యాయ విచారణకు సిద్ధమా!?

**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మానవ హక్కుల ఉల్లంఘన పై అంబటి రాంబాబు న్యాయ విచారణకు సిద్ధమా.....!? అని మంత్రి రాంబాబుకి, టీడీపీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య బహిరంగ సవాల్ విసిరారు. బుధవారం సత్తెనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ భవనంలో టీడీపీ న్యాయవాదులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూజల మాట్లాడారు. సత్తెనపల్లి నియోజకవర్గలో గడిచిన నాలున్నార ఏళ్ళుగా యస్సి, ఎస్టీ, బీసీ వర్గాల పై జరిగిన భౌతిక దాడులు, అక్రమ కేసులు నమోదు, తప్పుడు కేసులు నమోదు, వాటి పేరుతో జైల్లో పెట్టడం, అదే విధంగా రాజకీయ నామినేటెడ్ పదవులు అమ్మకాలు, సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలో మంత్రి రాంబాబు అక్రమ ఆస్తులపై న్యాయవిచారణ కి సిద్ధమా..!? అని ఆయన, రాంబాబు కి బహిరంగ సవాల్ విసిరారు. ప్రతి రోజు తప్పెట్లు మేళాలతో ఊరేగుతున్న మంత్రి రాంబాబు, జనసేన రాజకీయ ప్రచార రథాన్ని అడ్డుకోవడం కూడా ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ విరుద్ధం అని బత్తుల ఆదినారాయణ హెచ్చరించారు. సమావేశంలో లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు, హైకోర్టు న్యాయవాది ఉల్లం శేషగిరిరావు, న్యాయవాదులు అనుమోలు జయరామ్, షేక్ జానీ ఖాజా వలి, బొక్క సంగీత రావు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం : కుమ్మర క్రాంతి కుమార్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జనవరిలో క్యాలెండర్ విధానంలో ఉద్యోగాలు భర్తీ చేస్తానని నాటి ప్రతిపక్ష నాయకుడు నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రం నిరుద్యోగ యువతకు తన పాదయాత్రలో హామీ ఇచ్చాడు. కానీ దాదాపు ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు కావస్తున్నా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం అన్యాయం ఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువత అత్యధికంగా ఆధారపడి ప్రిపేరయ్యే డీఎస్సీ గ్రూప్ 2 వంటి అనేక లక్షల ఉద్యోగాలకు నేటికీ ఒక నోటిఫికేషన్ రాకపోవడం ఒక ఉద్యోగం కూడా భర్తీ చేయకపోవడం వలన ఈ రాష్ట్రంలో లక్షల మంది నిరుద్యోగ యువత ఆందోళనలో ఉన్నారని ఈరోజు గుంటూరు నగరం చుట్టుగుంటలోని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో యువజన విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువత - భవిష్యత్తు అనే కార్యక్రమంలో కార్యక్రమ అధ్యక్షుడు బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్ తెలియచేశారు. అదే విధంగా కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో యువత ఎటువంటి ఉపాధి లేకపోవడం అటు కుటుంబంలోనూ ఇటు సమాజంలోనూ సరైన విలువ లేకపోవడం వలనమానసిక బాధలకులోనై మత్తు పానయాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారాల పైన దృష్టి పెట్టాలని లేనిపక్షంలో ఈ ప్రభుత్వానికి ఓట్లు వేసిన ప్రజలే ముఖ్యంగా యువత తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారుయు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లె ఈశ్వర్ రావు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, రాష్ట్ర అధికార ప్రతినిది బాదుగున్నాల శ్రీనివాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్,రాష్ట్ర బీసీ నాయకులు డబ్బుకొట్టు రామకృష్ణ, బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కొల్లికొండ వెంకట సుబ్రహ్మణ్యం, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారెపల్లి మహేష్, రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కిరణ్ గారు, మరియు నియోజకవర్గం బీసీ నాయకులు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆశల పల్లకిలో ఊగిసలాట..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలను కొనసాగిస్తుందా.. లేక మారుస్తుందా, టీడీపీ నుంచి బరిలో ఉండేది ఎవరని అన్ని వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇటీవల సీఎం జగన్ వైకాపా ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించినప్పుడు చేసిన వ్యాఖ్యలు తమ అందరికీ టికెట్లు దక్కుతాయనే ఆశతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎమ్మెల్యేలు ఉన్నారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడిగుంటూరు.జిల్లాలోని 17 అసెంబ్లీ, 3 ఎంపీ స్థానాలను వైసీపీ 15 అసెంబ్లీ స్థానాల్లో 2 పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించింది. తెదేపా 2. అసెంబ్లీ స్థానాలు, గుంటూరు పార్లమెంటు స్థానాన్ని గెలుచుకుంది. . తరువాత జరిగిన సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో అ?ధికార బలాన్ని ఉపయోగించి వన్‌సైడ్ స్థానాలను వైసిపి దక్కించుకుంది. సర్పంచ్ ఎన్నికల్లో తెదేపా ఎలాంటి వ ట్ట సా ది, ం చ లో క పో ం ం ం ది గురజాలనియోజకవర్గంలోనీదాచేపల్లిమండలంలో టీడీపీ మద్దతుదారులు గట్టి పోటీనివ్వ గలిగారు. మంగళగిరి నియోజకవర్గ మండలంలో కూడా తెదేపా గట్టిగా నిలబడి ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ ఇచ్చింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో జడ్పీటీసీ, మండల పరిషత్ స్థానాలల్లో టీడీపీ నామమాత్రం గానే పోటీలో నిలబడింది. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలో వైసీపీకి ఎదురే లేకుండా పోయింది. అయితే ఇప్పుడు పరిస్థితి కొంతమేర కుమారు తున్నట్లు ప్రజల నాడి, సర్వే సంస్థల ఫలితాలు చెబుతున్నాయి. నియోజకవర్గాల్లో వైసీపీ ఎమ్మెల్యేలపై సీఎం జగన్నిర్వహిస్తున్న.. సర్వేపనితీరు బట్టే వచ్చే ఎన్నికల్లో సీట్లు ఉంటాయని సీఎం పదే పదే చెబుతున్నారు. జగన్ ఐ ప్యాక్ బృందంతో పాటు సొంతంగా చేసిన సర్వేలో జిల్లాలో కొన్ని చోట్ల ప్రజా వ్యతిరేకత ఉన్నట్లు తెలిసిందని సమాచారం. తాజాగా తెదేపా, జనసేన పార్టీల మధ్య పొత్తు ఖాయం కావడంతో ముఖ్యమంత్రి జగన్ తన వ్యూహాన్ని పూర్తిగా మార్చబోతున్నారు. నాలుగున్నర ఏళ్లకే ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నట్లు సర్వేలో వెల్లడవుతున్నట్లు తెలిసింది. జగన్ సీఎం అయితే అమరావతి రాజధాని ఉన్న గుంటూరు జిల్లాకు మహర్దశ పడుతుందని జనం భావించారు.

వైఎస్ మార్కు అభివృద్ధి జగన్ పాలనలోనూ ఉంటుందని అనుకున్నారు. అయితే ఈ మూడున్నరేళ్లలో జగన్ మార్కు డెవలప్‌మెంట్ లేదు. నవరత్నాల ద్వారా పేద ప్రజల మన్ననలు అందుకుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే అయితే శాశ్వత ప్రయోజనాలు ఇచ్చే అభివృద్ధి కనిపించడం లేదని ప్రజానీకం అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. దీంతో పాటు బంగారు ధరలను తలపించేలా నిత్యావసర ధరలు పెరిగిపోవడం, పన్నులు బాదేయడం, రాజకీయ కక్ష సా?ధింపులు తటస్థ, మధ్య తరగతి ఓటర్లను సైతం ఆలోచింప జేస్తున్నాయని అంటున్నారు. అలాగే భూకబ్జాలు, దౌర్జన్యాలుపెరిగిపోవడంతో ఓటర్లలో మార్పు వస్తున్నట్లుచెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఈసారి ఎన్నికల్లో రాజధాని వ్యవహారం కూడా ప్రభావం చూపే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అనేక చోట్ల నువ్వా, నేనా అనేలా హోరాహోరీ పోరు జరగనున్నట్లు సర్వేలో వెల్లడైందని చెబుతున్నారు. ఇంకా ఎన్నికల సమయం ఏడాదిన్నర ఉండడంతో అప్పటికి జిల్లా రాజకీయ ముఖచిత్రం మారే అవకాశం ఉందని అంటున్నారు. ఇటీవల వైసీపీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, నాయకులతో సీఎం జగన్ నిర్వహించిన సమావేశంలో ఏ ఒక్క ఎమ్మెల్యేని తాను వదులుకోనని అందరికీ న్యాయం చేస్తానని చెప్పడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో సరికొత్త ఆశలు చిగురుస్తున్నాయి. తమకు వచ్చే ఎన్నికల్లో టికెట్ తప్పకుండా దక్కుతుందనే. భావనలో ఉన్నారు. ఇప్పటికే వైకాపా ఒకటికి రెండుసార్లు ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే చేయించి నివేదిక సిద్ధం చేసినట్లు తెలియడంతో వచ్చే ఎన్నికల్లో మా ఎమ్మెల్యేకు టికెట్ వస్తుందా, లేదా అంటూ వైసీపీ నేతలు, కార్యకర్తలు జోరుగా చర్చించుకోవడం కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ఈసారి గెలుపు గుర్రాల కోసం టీడీపీ ఇప్పటినుంచే అన్వేషణ మొదలుపెట్టింది. ముఖ్యమంత్రిగానే అసెంబ్లీలో అడుగు పెడతానన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టు జైల్లో ఉన్నారు. జైల్లో ఉన్న కారణంగా . గత నెలలో జరిగిన బడ్జెట్ సమావేశాలకు చంద్రబాబు అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాలేదు. గతంలోని చంద్రబాబు ఉమ్మడి గుంటూరు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో త్వరలో పర్యటనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు అనూహ్యంగా జైలుకు వెళ్లడంతో ఆయన పర్యటనలు ప్రస్తుతానికి లేనట్లేనని తెలుస్తోంది. ఒకవేళ ఒకవేళ బాబు పర్యటనలు చేయాల్సివస్తే తెదేపా శ్రేణులు ఇలా ప్లాన్ చేస్తాయో చూడాల్సి ఉంది.. కొన్ని సర్వే సంస్థలు నిర్వహించిన సర్వేల్లో తమ పార్టీ పుంజుకుందని టిడిపి నేతలు చెబుతున్నారు. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో రెండు చోట్ల టీడీపీ గెలుపొందగా ఈసారి మెజారిటీ స్థానాల్లో పలుచోట్ల తీవ్ర పోటీ నెల కొనే అవకాశం ఉందని భావిస్తున్నారు . కేవలం టీడీపీ, వైసీపీకి ఒకటి రెండు చోట్ల మాత్రమే తేడా ఉందని సర్వేలు చెబుతున్నాయని రాజకీయ పరిశీలకు లు అంటున్నారు. ఎక్కువ చోట్ల అభ్యర్థులను వెతికే పనిలోఉన్నారుఅయినప్పటికీ ఏడాదిన్నర ముందే ప్రజలు తమ వైపు మొగ్గు చూపుతున్నారని వైకాపా, తెదేపా, జనసేన ఎవరికి వారే చెప్పుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో సీనియర్ తెదేపా నాయకులు ఎక్కువ మంది ఉన్నా వీరితో పాటు ఎక్కువమంది టికెట్టు ఆశించే యువత సంఖ్య టీడీపీలో పెరిగిపోయింది.. దీనికి కారణం తెదేపా, జనసేన మధ్య పొత్తు ఉండటంతో ఈసారి తప్పక గెలుస్తామనే ధీమా వారిలో నెలకొంది. కొందరు సీనియర్ నాయకులు సైకిల్ ఎక్కేందుకు సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. దీంతో పాటు టికెట్ ఆశించే వారి సంఖ్య ఎక్కువ కావడంతో గెలుపు గుర్రాల కోసం టీడీపీ సర్వే చేస్తోంది. అటు వైసీపీ, ఇటు టీడీపీ సర్వేలు చేస్తుండడంతో జిల్లాలో అంతా రాజకీయ వాతావరణం ఇప్పుడు సర్వే టైమ్స్ అన్నట్టుగా ఉంది. ఒకవేళ తెదేపా, జనసేన, తో పాటు భాజపా పార్టీల మధ్య పొత్తు కుదిరితే మాత్రం ఉమ్మడి గుంటూరు జిల్లాలో సమీకరణలు మారిపోయే అవకాశం ఉంది. భాజపా తెదేపా తో కలవడానికి సుముఖంగా లేదని చెబుతున్నారు. జనసేన, తెదేపా మధ్య పొత్తు ఇప్పటికే కుదిరింది. . అయితే పొత్తు కుదిరినా ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు విషయం వివాదంగా మారే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.

## మిర్చి రైతుల గగ్గోలు..!

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. గతేడాదితో పోల్చితే 23 వేల ఎకరాల్లో సాగు పెరిగింది. ఎకరా మిరప సాగుకు రెండేళ్ల కిందటి వరకు రూ.1.50 లక్షల నుంచి రూ.1.75 లక్షల వరకు ఖర్చయ్యేది. నల్లతామర పురుగు తాకిడి నేపథ్యంలో రసాయనాల వాడకం పెరిగింది. హైబ్రిడ్ రకాలు వేస్తే ఎకరాకు రూ.2.25 లక్షలకు పైగా ఖర్చవు తోంది. ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి వచ్చి నా గట్టెక్కుతామనే ఆశతో రైతులు పెట్టుబడికి వెనకా డటం లేదు. ఈ ఏడాది ఇప్పటికే సాగుదారులు ఎకరా కు 50నుంచి రూ.60 వేలకు పైగా ఖర్చు పెట్టారు.

**తడి కోసం తంటాలు**

రాష్ట్రంలో 99శాతానికి పైగా రైతులు సాగునీటి ఆధారంగానే మిరప వేస్తారు. వర్షాలు అనుకూలిస్తే అక్టోబరు వరకు నీటి తడులు అక్కర్లేదు. ఈ ఏడాది సెప్టెంబరు నుంచే వానల్లేకపోవడంతో మొక్కలు నాటడం నుంచి ట్యాంకర్లపై ఆధారపడ్డారు. కాల్వలకు ఆరుతడి ఇస్తారనే ఆశతో పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో మిరప వేసిన రైతులు నీరందక అవస్థలు పడుతున్నారు. పల్నాడు, జిల్లాల్లోనూ నీరందక పంట ఎండుముఖం పట్టింది. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో మిర్చి సాగుతున్న అనేక నియోజకవర్గాల్లో కాల్వలకు నీరు రాక దూరప్రాంతాల నుంచి ట్యాంకర్లతో తెచ్చి తడులు అందిస్తున్నారు. ఒక్కో తడికి రూ.20 వేలకు పైగా అవుతోందనీ రైతులు వాపోతున్నారు.. ప్రభుత్వం సాగర్ కాల్వ ద్వారా నీరివ్వాలని రైతులు కోరుతున్నారు. అయితే ఈ ఏడాది.. నాగార్జున సాగర్‌లో. సాగునీరు రైతుల అవసరాలకు తగినంతగా లేకపోవటం వల్ల సాగునీరు విడుదల చేయాలంటే అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే సాగర్ ఆయకట్టు పరిధిలో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ప్రధాన కాలువల పరిధిలో వారబంది విధానాన్ని అమలు చేస్తున్నారు. వచ్చే వేసవి దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య రాకుండా అవసరమైతే సాగునీరు ఆపేయాల్సిన పరిస్థితి ఉంటుందనీ ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రభుత్వానికి సూచించినట్లు చెబుతున్నారు. అధికారుల ప్రకటనతో రైతుల్లో ఆందోళన నెలకొంది.

**విజృంభిస్తున్న తెగుళ్లు**

నేలలో తేమ లేకపోవడంతోపాటు 40 డిగ్రీల వరకు నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో బెట్ట పరిస్థితులు అధికమయ్యాయి. గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, జిల్లాల్లో జెమిని వైరస్ ప్రభావంతో ఎకరాలకు ఎకరాల్లో తోటలు వదిలేస్తున్నారు. ఎండ, తెగులుతో మొక్కలు గిడసబారుతున్నాయి. ఎన్ని మందులు చల్లినా నియంత్రించలేకపోతున్నామని, అధికారులు మాత్రం ఆకుముడత అని కొట్టిపారేస్తున్నారని రైతులు చెబుతున్నారు. గుంటూరు జిల్లాలోనూ తెగుళ్లు ప్రబలాయి. కాలర్‌రాట్ తెగులుతో ఆకులు ఎండి, రాలిపోయి మొక్క క్రమంగా చనిపోతోంది. తోటలు తొలగించడం తప్ప మరో మార్గం కన్పించడం లేదు. పల్నాడు జిల్లాలోని అనేక మండలాలతోపాటు పలుచోట్ల వైరస్ ఉద్ధృతి తీవ్రంగా ఉంది.

## మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే సీఎం ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను లాంఛనంగా ప్రారంభిం చిన అనంతరం సెప్టెంబరు 30 నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో అన్ని వార్డు సచివాలయ పరిధిలో క్యాంపుల నిర్వహి స్తున్నా మన్నారు. ఐదు దశల్లో జరిగే కార్యక్రమంలో ఇంటిం టింకి క్యాంపులపై అవగాహన కల్పించటం, వైద్య పరీక్షలు నిర్వహించి డేటాను యాప్‌లో నమోదు చేయ టం, క్యాంపులు జరిగే తేదీ, వివరాలపై ప్రచారం కల్పించటం, క్యాంపు నిర్వ హించటం, క్యాంపులో తదుపరి స్థాయి వైద్యసేవలకు రిఫర్ చేసిన వారికి ఉచితంగా డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి స్థాయి వైద్య సేవలు అందించటం జరుగు తుందన్నారు. బీపీ, షుగర్ పరీక్షలతో మహిళ లకు రక్తపరీక్షలను నిర్వహిస్తు న్నారని, జ్వర లక్షణాలు ఉన్న వారికి డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. వైద్యా రోగ్యశాఖతో పాటు సచివా లయ ఉద్యోగులు, పట్టణాల్లో మున్సిపల్ అధికారులు, గ్రామాల్లో పంచాయి తీ అధికా రులు, స్థానిక ప్రజాప్రతి నిధులు క్యాంపులలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అధికారులు క్యాంపులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షిస్తు న్నారన్నారు. డీఎంహెచ్ఓ డా. శ్రావణ బాబు, డీపీఎం డా. చుక్క రత్నమన్మోహన్, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటకృష్ణయ్య, వైసీపీ నాయకులు నూరి ఫాతిమా వైద్యాధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ స్ఫూర్తితో బడ్డీ కొట్టు అందచేత




మంగళగిరి మేజర్ న్యూస్: చినకాకాని గ్రామంలో నారా లోకేష్ స్ఫూర్తితో చిరు వ్యాపారి గుంటి శివ నాగలక్ష్మి కి బడ్డీ కొట్టును తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ బుధవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో చినకాకాని గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మా హరిబాబు, పొన్నగంటి సాంబశివరావు, పలగాని నాగబాబు, బొర్రా కిరణ్, రాయల్ అనిల్, ఆకురాతి సాంబశివరావు, బొర్రా సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు. తమ జీవనోపాదికి తోడ్పాటు నందించిన నారా లోకేష్ కి, జవ్వాది కిరణ్ చెం ద్ కి, తెలుగుదేశం పార్టీ నాయకులకు గుంటి శివ నాగలక్ష్మి కుటుంబం ధన్యవాదములు తెలిపారు.

## శ్రీ కాళీ వనశ్రమంలో అంగరంగ వైభవంగా ముగిసిన శ్రీదేవి శరన్నవరాత్రి నవరాత్రి ఉత్సవములు



పెదకాకాని మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నంబూరు శ్రీ కాళీ వన ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి పూజ్య యోగిని శ్రీ చంద్ర కాళీ ప్రసాద మాతాజీ వారి ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి 25వ తారీకు వరకు ఆశ్రమంలో జరిగిన శ్రీదేవి శరన్నవరాత్రి పూజా మహోత్సవములు బుధవారంతో ముగిశాయి అశేష భక్త జనం మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో ఆశ్రమంలో శ్రీ రామలింగేశ్వర సమేత శ్రీ మహంకాళి పరమేశ్వరి దేవి ఆలయంలో ఉత్సవములు అత్యంత వైభవంగా జరిగాయి శ్రీ మాతాజీ వారు భక్తులకు తమ స్వహస్తములతో తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదములు అందజేశారు ఆశ్రమ వ్యవస్థాపకులైన పరమ పూజ్య చైతన్య సమర్థ సద్గురు శ్రీ హనుమత్ కాళీ ప్రసాద బాబుజి మహరాజు వారు ఆశ్రమంలో జగన్మాత పూజలకు శ్రీకారం చుట్టారని స్వామీజీ పరంపరను కొనసాగిస్తూ ప్రతిరోజు సత్సంగ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మాతాజీ తెలిపారు శరన్నవరాత్రి ఉత్సవములలో మూలా నక్షత్రం నాడు అమ్మవారు సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు విజయదశమి నాడు వేలాదిమంది భక్తులు సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్నారు.

## బాలు నాయక్ మృతి పార్టీకి తీరనిలోటు
## జూలకంటి : జూలకంటి గౌతంరెడ్డి



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన మల్లవరం గ్రామ టీడీపీ నేత కొర్రా బాలు నాయక్(56) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు.టీడీపీ రాజకీయ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ గ్రామం లో పార్టీ బలోపేతానికి ఆయన కృషి చేశారు.గత కొంతకాలంగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఇటీవల తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాయక్ ను పరామర్శించి మెరుగైన వైద్య చికిత్సకై ఆర్థిక సాయం అందించారు.ఆయనకు భార్య మంగమ్మ ,ఒక సంతానం.బాలునాయక్ మృతి పట్ల కుటుంబీకులకు పలువురు మండల టీడీపీ నేతలు సంతాపం వ్యక్తం చేశారు.సంతాపం వ్యక్తం చేసిన వారిలో మాచర్ల నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి బ్రహ్మారెడ్డి, మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి,దండే శివయ్య, చేరెడ్డి కృష్ణారెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, మాలి రాజారెడ్డి,మర్రి రాజ్ కుమార్, ముని నాయక్, మల్లయ్య యాదవ్ తదితరులున్నారు.

# “మనం చేద్దాం జగనాసుర దహనం” కార్యక్రమం



గుంటూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా నిర్బంధించినందుకు నిరసనగా, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన 'విజయదశమి' పర్వదిన సందర్భంగా స్తంభాలగారువు, చేబ్రోలు హనుమయ్య విగ్రహం వద్ద గుంటూరు జిల్లా టీడీపీ బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ విభాగం నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో “మనం చేద్దాం జగనాసుర దహనం” కార్యక్రమంలో భాగమైన “సైకో పోవాలి” అని వ్రాసిన ప్రతులను మంటల్లో వేసి దహనం చేయడం జరిగింది. శాంతియుతంగా కార్యక్రమం చేస్తుండగా పోలీసులు అడ్డుకొని ఆపడానికి, విఫలం చేయడానికి ప్రయత్నించారు కానీ తెదేపా శ్రేణులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గుంటూరు జిల్లా టీడీపీ బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధ్వంసకర విధానాలతో రాష్ట్రం అధోగతి పాలయ్యింది.. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్థానం ప్రజల హృదయాల్లో గుడి కట్టుకొని ఉందని అన్నారు. జగన్ రెడ్డి చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఏ ఒక్కటీ నిరూపించలేదని తెల్చి చెప్పారు. తమ అధినేతపై ,పార్టీ నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని అన్నారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. సైకో జగన్ పోతేనే సామాన్యుడు బ్రతకడానికి వీలవుతుందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక, ఆటవిక పాలన నశించాలని,తప్పుడు విధానాలతో ప్రతిపక్ష నేతలను, చంద్రబాబు నాయుడు గారిని ఇబ్బంది పెడుతున్న జగనాసుర పాలన అంతమొందించాలని, రాష్ట్రంలోని ప్రజలందరూ కోరుకుంటున్నారు. సైకో పాలన అంతం కావడం కన్నా రాష్ట్రానికి మంచి ఏముంటుంది.. దానికి చిహ్నంగా విజయ దశమి నాడు మంటలు వెలిగించి నినాదాలు చేస్తూ సైకో పోవాలి అనే కరపత్రాలను మంటల్లో వేసి దగ్ధం చేశారు. అవినీతి, అరాచకం తప్ప అభివృద్ధి తెలియని జగన్ రెడ్డి పాలన అంతం చేసేందుకు బీసీలంతా ఓటు అనే ఆయుధంతో సిద్ధంగా ఉండాలని, వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ప్రతిపక్ష హోదా కూడా రాకుండా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు %ణతీ%. నిమ్మల శేషయ్య, టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుమ్మేటి మురళి, జిల్లా బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి గట్టి శ్రీనివాస్, జిల్లా బీసీ విభాగం అధికారప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య, తూర్పు నియోజకవర్గం 55 వ డివిజన్ అధ్యక్షులు మేకపోతుల సోమశేఖర్, తూర్పు నియోజకవర్గం తెలుగుయువత ప్రధానకార్యదర్శి దాసరి మస్తానరావు, నులిపురి శ్రీనివాసరావు, రాయ వెంకటేశ్వరరావు, పాలడుగు చైతన్య, భీమినేని సాంబశివరావు, జోజప్ప సుబ్బారాయుడు, తిరుపతిరావు, నామినేని సుజన్, కృష్ణ, ముప్పా మురళి, జల్లెడ గావాస్కర్, కాకునూరి నాగార్జున తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడు కుమారుడు కత్తితో దాడి



తెనాలిక్రైమ్, మేజర్ న్యూస్: కత్తితో దాడి చేసిన ఘటన రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో చోటుచేసుకుంది.బాధితుడు సుధీర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన ఉన్నం సుధీర్ అలియాస్ సన్నీ సోమవారం సాయంత్రం ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా వాహనాన్ని వైసీపీ నాయకుడు కుమారుడు అఖిల్ ఆపి తాళం తీసుకోగా నా తాళం ఇవ్వు అని సన్నీ అడుగగా నేనివ్వనని తెలుపగ అప్పటికే అతని ప్రక్కన ఉన్న అతని అనుచరులు సన్నీని పట్టుకోగా కత్తితో దాడి చేశాడు.బాధితులడు తెనాలి జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతూన్నాడు. దాడి ఘటనపై బుధవారం తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు.

**నన్ను అడ్డగించి నాపై కత్తితో దాడి చేశారు :** బాధితుడు ఉన్నం సుధీర్ నేను హైదరాబాద్ ఐఎఫ్బి కంపెనీలో ఉద్యోగం చేస్తుంటాను.దసరా సెలవుల నేపధ్యంలో ఇంటికి వచ్చాను.సోమవారం సాయంత్రం తిరుగు ప్రయాణానికి మా ఇంటి వద్ద నుంచి మా నాయనమ్మకి చెప్పడానికి బీసీ కాలనీ వెళ్తుండగా జూబ్లీ పాఠశాల వద్ద పిసపాటి అఖిల్ నా బైక్ ను ఆపి తాళం లాక్కున్నాడు. తాళం ఇవ్వమని అడిగాను.వెంటనే సుద్దపల్లి దీపక్,సుద్దపల్లి కృష్ణ,సుద్దపల్లి రాకేష్,నలుకుర్తి జోసెఫ్ అలియాస్ చందు నా రెండు చేతులు వెనక్కి లాగి పట్టుకున్నారు.సుద్దపల్లి రవి కత్తి ఇవ్వగా పిసపాటి అఖిల్ కత్తితో దాడి చేశాడు. ఇరువురు కేసులు నమోదు:ఎస్ఐ ప్రసన్న కుమార్ కొలకలూరులో జరిగిన ఘటనపై ఇరువురుపై కేసులు నమోదు చేశాము.ఇటీవల కొలకలూరు గ్రామం నుంచి వివాదాస్పద ఘటనలు జరుగుతున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా,అల్లర్లు సృష్టించిన కేసులు నమోదు చేసి రౌడీ షీట్ లు ఓపెన్ చేస్తాము. ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో యువత జాగ్రత్తగా ఉండాలి.గొడవలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.

# పంటపొలాలకు నీరు అందించాలంటూ అఖిలపక్ష రైతుల ఆధ్వర్యంలో ధర్నా



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : పంట పొలాలకు సాగునీరు అందించాలంటూ అఖిలపక్ష రైతు సంఘా లు . హై లెవెల్ ఛానల్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం దుగ్గిరాలలోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు .దుగ్గిరాల మండలంలోని గ్రామాల నుండి తరలివచ్చిన రైతులు నాయకులు ఇరిగేషన్ కార్యాలయం వద్ద బైఠాయించి ధర్నా నిర్వహించారు. పెదవడ్లపూడి ఛానల్ ఎత్తిపోతల పథకం కి నిధులు మంజూరు చేసి ఐదు మండలాల పరిధిలోని 26 వేల ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించక పోవడం వల్లనే పనులు ఆగిపోయని తక్షణమే విడుదల చేసి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి 6000 క్యూసెక్కుల నీటిని అందించాలని డిమాండ్ చేశారు. నీటి కోసం ఒక్కొక్క రైతు పదివేల రూపాయలు ఖర్చు చేసి రైతుల అప్పులు ఊపులో కి వెళుతున్నారని రైతాంగం పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు .ఈ ధర్నాలో కల్లం రాజశేఖర్ రెడ్డి ,నందిపాటి జోగారావు ,వాసిరెడ్డి శ్రీనివాసరావు, పెనిగిళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,గూడూరు వెంకటరావు తోటకూర సీతారామయ్య జవ్వాది కిరణ్ చంద్, జొన్న శివశంకర్ ,ఎండి నిజాముద్దీన్ నాయుడు సీతయ్య, బొంతు శివ సాంబి రెడ్డి,పసుపులేటి శ్రీనివాసరావు ,జెట్టి. బాలరాజు ,కె నాగమల్లేశ్వరరావు, ఆలపాటి రామారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## “మానవత్వం పరిమళించే మంచి మనుషులు” అనే కార్యక్రమం

వినుకొండ మేజర్ న్యూస్ : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమంలో “మానవత్వం పరిమళించే మంచి మనుషులు” అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి కరిముల్లా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ బొల్లా వెంకట కోటయ్య దంపతులు, కాంట్రాక్టర్ అల్లా బక్షు దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట కోటయ్య మాట్లాడుతూ అనాథలను తమ తల్లిదండ్రులుగా భావించి సేవలను అందిస్తున్న గుమ్మడి దంపతులను అభినందించారు. మానవత్వం నశిస్తున్న నేటి రోజుల్లో విలువలను కాపాడుతూ భవిష్యత్తు తరాలకు మార్గ నిర్దేశం గుమ్మడి వృద్ధాశ్రమం ద్వారా తెలియపరుస్తున్నారని అన్నారు. మరో ముఖ్య అతిథైన అల్లా బక్షు మాట్లాడుతూ సేవ చేయడం గొప్ప అదృష్టం అని ఆ భాగ్యం గుమ్మడి దంపతులకు దక్కిందని అన్నారు. అనంతరం బొల్లా వెంకట కోటయ్య సత్యవతమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొల్లా వెంకట కోటయ్య దంపతులను మరియు అల్లా బక్షు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు కీర్తి పార్టీ వెంకటేశ్వర్లు, బొల్లా రమేష్ బాబు, కిషోర్ బాబు, హర్షిత రామ్, మహమ్మద్ యాఖుబ్, సద్దాం, అంజి, సూరిబాబు మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమ పాలనకు సీఎం జగన్ శ్రీకారం

## వైసీపీ నియోజకవర్గ మసీదుల ప్రచార కమిటీ ప్రతినిధి షేక్ నాజర్



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టి కొనసాగిస్తు న్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ మసీదుల ప్రచార కమిటీ ప్రతినిధి షేక్ నాజర్ అన్నారు. మంగళవారం పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో పలు మసీదుల్లో హమ్ సబ్ జగన్ కే సాద్ కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు వి. ఖాదర్ బాషా ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా నాజర్ మాట్లాడుతూ ముస్లింలకు మేలు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి ఆశయాన్ని కొనసాగిస్తూ ముస్లింల అభివృద్ధికి, మసీదులు ఇమామ్ మరియ మౌజనుల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్నారు. రానున్న కాలంలో కూడా ముస్లింల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమవుతుందన్నారు. గత పాలకులు ముస్లింలకు ఓటు బ్యాంకు గాని చూశారే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ సందర్భంగా మసీదుల్లో ఇమాములకు, సరిగ్గా గౌరవ వేతనం అందుతుంద.. లేదా.. అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ముస్లింల సంక్షేమానికి, మసీదుల సంక్షేమానికి తీసుకోవలసిన చర్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చేయడమే "హమ్ సబ్ జగన్ కె సాద్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం మసీదుల కమిటీ సభ్యులకు అందరికీ సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ పెదకాకాని మండల అధ్యక్షుడు గుంటుముక్కల పూర్ణ చంద్రావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు సుంకర నర్సిరెడ్డి, నంబూరు ఎంపీటీసీ-2 లతీఫ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెహమాన్ ,భాష ,రఫీ, ఇమ్రాన్ ,మరియు మసీదుల కమిటీ ప్రెసిడెంట్లు,మెంబర్లు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామరక్ష లాంటిది : కత్తెర సురేష్ కుమార్



తాడికొండ మేజర్ న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామరక్ష లాంటిదని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు ఫిరంగిపురం మండలం 113 తాళ్లూరులో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడా రు పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారి వైద్యానికి వారికి డబ్బులు ఖర్చు కాకూడదని భావించి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు అనారోగ్యాని కి గురైన వారిని గుర్తించి వారిని శిబిరా లకు తరలించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు కిట్లు అందజేస్తు న్నట్లు చెప్పారు అదేవిధంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తున్నట్టు వెల్లడించారు 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదు అని అన్నారు వారిని ఓటు రాజకీయాలకు వాడుకు న్నారని తెలిపారు ప్రజల బాగోగులు చూస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు ఏ ప్రభుత్వంలో కూడా ఈ విధంగా పేదలకు అండగా నిలిచిన వారు ఎవరు లేరన్నారు జగన్మో హన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను అన్ని అమలు చేశారని తెలిపారు ఆయనను తిరిగి గెలిపించు కుంటే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జరుగు తాయని చెప్పారు తిరిగి ఆయనను గెలిపించు కోవలసిన బాధ్యతను ప్రజలు తీసుకోవాలన్నారు ఎన్నికల సమయంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ వస్తారని వారి మాటలు నమ్మవద్దని సూచించారు వారికి అధికార దాహం తప్ప ప్రజల బాగోగులు పట్టవు అన్నారు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు అని తెలిపారు దేశం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందని చెప్పారు ఈ సందర్భంగా మెడికల్ క్యాంపును సందర్శించారు పరీక్షలు చేయించుకున్న వారికి మందులు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు కార్యక్రమంలో జడ్పిటిసి కత్తిరేణ మ్మ మండల పార్టీ అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి చిట్టా అంజిరెడ్డి ఎంపిటిసి నాగవేణి సర్పంచ్ చుక్కా రూతు జేమ్స్ ఇన్నయ్య పి శ్రీనివాస్ రెడ్డి ఇంకా పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల ఉల్లంఘున పై అంబటి రాంబాబు న్యాయ విచారణకు సిద్ధమా!?




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: మానవ హక్కుల ఉల్లంఘున పై అంబటి రాంబాబు న్యాయ విచారణకు సిద్ధమా.....!? అని మంత్రి రాంబా బుకి, టీడీపీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య బహిరంగ సవాల్ విసిరారు. బుధవారం సత్తెనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ భవనంలో టీడీపీ న్యాయవాదులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూజల మాట్లాడారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో గడిచిన నాలున్నార ఏళ్ళుగా యస్సి, ఎస్టీ, బీసీ వర్గాల పై జరిగిన భౌతిక దాడులు, అక్రమ కేసులు నమోదు, తప్పుడు కేసులు నమోదు, వాటి పేరుతో జైల్లో పెట్టడం, అదే విధంగా రాజకీయ నామినేటెడ్ పదవులు అమ్మకాలు, సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలో మంత్రి రాంబాబు అక్రమ ఆస్తులపై న్యాయవిచారణ కి సిద్ధమా..!? అని ఆయన, రాంబాబు కి బహిరంగ సవాల్ విసిరారు. ప్రతి రోజు తప్పెట్లు మేళాలతో ఊరేగుతున్న మంత్రి రాంబాబు, జనసేన రాజకీయ ప్రచార రథాన్ని అడ్డుకోవడం కూడా ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ విరుద్ధం అని బత్తుల ఆదినారాయణ హెచ్చరిం చారు. ఈ సమావేశంలో లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు, హైకోర్టు న్యాయవా ది ఉల్లం శేషగిరి రావు, న్యాయవాదులు అను మోలు జయరామ్, షేక్ జానీ ఖాజా వలి, బొక్క సంగీత రావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసుర మర్దని అలంకారంలో భక్తులకు అనుగ్రహం

వినుకొండ మేజర్ న్యూస్ : శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవములలో 9వ రోజు వినుకొండ పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్లో కల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు అమ్మవారు మహిషాసుర మర్దని అలంకారంలో భక్తులకు అనుగ్రహం ఇచ్చినది. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ప్రతిరోజు 11 జలకలశములతో మహిళల మహిళలచే ఊరేగింపు జగద్గురు పీఠం వినుకొండ వారిచే వేద పఠనం 500 మంది మహిళలతో లక్ష కుంకుమార్చన దంపతులు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు కుంకుమ పూజలు నిర్వహించడమైనది. చివరి రోజు మహా చండీ హోమము పూర్ణాహుతి సందర్భంగా శ్రీ ఎడవల్లి శ్రీనివాస శర్మ గారి ఆధ్వర్యంలో ఆలయ ఆర్యవైశ్యవ సదావర్తి సంఘ పాలకమండలి సభ్యులచే పూర్ణాహుతి జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ మిత్తింటి కృష్ణ ఆంజనేయులు గారు నేరెళ్ల వెంకట పాపారావు గారు పెనుగొండ రమేష్ గారు పెండ్యాల శ్రీనివాసరావు గారు కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు గారు కోట వెంకట ప్రకాష్ బాబు గారు ఇంకా ఇతర ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు ఆర్యవైశ్య ప్రముఖులు అమ్మవారి భక్తులు పాల్గొనినారు. ఈ కార్యక్రమంలో అన్నింటిలో వినుకొండ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆర్యవైశు ్యలు అమ్మవారి భక్తులు వేలాదిగా పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా అధ్యక్షులు శ్రీ మిత్తింటి కృష్ణ ఆంజనేయులు గారు కోరినారు అలాగే అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# జమ్మిగుంపుల లక్ష్మి నర్సమ్మకు నివాళులు అర్పించిన చల్లగుండ్ల



గురజాల, మేజర్ న్యూస్ : గురజాల మండలంలోని పులిపాడు గ్రామంలో అనారోగ్యంతో మరణిం చిన జమ్మిగుంపుల వెంకటేశ్వర్లుగ భార్య జమ్మిగుంపుల లక్ష్మీనరసమ్మ భౌతికకాయానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు చల్లగుండ్ల శ్రీనివాస్ బుధవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

# రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం



విజయపురిసౌత్, మేజర్ న్యూస్: ఈరోజు మాచర్ల మండలంలోని విజయపురి సౌత్ గ్రామంలో మండల పరిషత్ పాఠశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాచర్ల మండల పరిషత్ అధ్యక్షులు బూడిద మంగమ్మ తనయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి వచ్చిన ప్రతి పేద ప్రజలకు,చిన్న పిల్లలకు అన్ని వైద్య సేవలు అందించాలని వైద్యా సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య నిపుణుల సెంటర్స్ ను పరిశీలించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు హెల్త్ కిట్లు అందజేశారు. గ్రామ వాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఎంపీడీవో సరోజినీ దేవి మాట్లాడుతూ విజయపురిసౌత్ లోనే రెండో రోజు జగనన్న సురక్ష క్యాంపు స్థానిక హై స్కూల్ ప్రాంగణం నందు గురువారం నాడు నిర్వహిస్తారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లుస్వామి, జగనన్న సురక్ష కన్వీనర్ శెరెడ్డి వీరారెడ్డి, ఈ.ఓ.పి.ఆర్డి కోటేశ్వరరావు,వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ చైర్మన్ బూడిద సైదులు ,వై.ఎస్.ఆర్.సి.పి మండల అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి ,కొత్తపల్లి సర్పంచ్ జయప్రకాష్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు తోటకూర పరమేశ్వర రావు, తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వెస్లీ ,కొప్పునూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రవీణ్, ముక్తియర్ జానీ, మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు బ్రహ్మం నాయక్, బాలాజీ నాయక్,గ్రామ వాలంటీర్స్, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశం అంతా చేస్తోంది రావణ దహనం, మనం చేద్దాం జగనాసుర దహనం



వినుకొండ మేజర్ న్యూస్: మాజీ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పై కక్ష సాధించడమే లక్ష్యంగా చేసిన అక్రమ అరెస్టును నిరసిస్తూ, వినుకొండ టీడీపీ కార్యాలయం వద్ద దేశం అంతా చేస్తోంది రావణ దహనం అని, మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమం అని, పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని తెలిపారు.అక్రమ కేసులు బనాయించడం తప్ప జగన్ పాలనలో ఒక్క అభివృద్ధి పని చేశారా అని ప్రశ్నించారు.జగన్ రెడ్డి నియంతృత్వ పాలనకు ప్రజలంతా ఏకమై చరమగీతం పాడబోతున్నారని ఆయన అన్నారు.

# ఘనంగా"మహా చండీ యాగం"

వినుకొండ మేజర్ న్యూస్: మండలం విఠం రాజు పల్లి గ్రామం వద్ద గల సాయి బృందావనం (చిన్న షిరిడి) శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి ప్రదాత పూజ్యశ్రీ హిమాలయ గురువు దివ్య ఆశీస్సులతో భారతదేశం లో మునుపెన్నడు జరగని విధంగా రెండవసారి అంగరంగ వైభవంగా ప్రారంభమైన తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి దసరా నవరాత్రుల శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు ఉదయం 6 గంటల నుండి గురూజీ చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి మొదటగా 9వ రోజు ప్రత్యేక అలంకారం శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలకు యాగ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి గురూజీ వారి ఆశీస్సులు పొందారు అలానే వినుకొండ మున్సిపల్ చైర్ పర్సన్ షకీలా దస్తగిరి మహిషాసుర మర్ధిని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అలానే స్వామి వారి ఆశీస్సులు పొందారు ఈ మహా చండీ యాగం మరియు అభిషేకాలలో భారీ సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని గురూజీ సమక్షంలో పట్టణానికి చెందిన మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు మరియు శ్రీ దుర్గా దేవి అలంకారం సందర్భంగా శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అనుగ్రహ కటాక్షసిద్ధి పూజ్య శ్రీ హిమాలయ గురుదేవుల వారి స్వహస్తమలచే పూజా కార్యక్రమాలు కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది ప్రతిరోజు మధ్యాహ్నం 3,000 మంది భక్తులకు అన్నసంతర్పణ దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు సాయంత్రం సత్సంగం భజన కార్యక్రమాలు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి గురువు గారి ఆశీస్సులు పొందారు ఈరోజు గురూజీ భక్తుని ఉద్దేశించి మాట్లాడుతూ పది రోజులు పాటు జరిగే ఈ మహెూత్సవములు సర్వలోక కళ్యాణార్థమై జరపబడుతున్నాయి రైతులు వ్యాపారులు కార్మికులు ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భూగర్భ జలాలు పెరిగి ప్రకృతి పచ్చదనముతో పరవశించాలని భక్తజన సమూహము ఈ మహెూత్సవాలలో పాల్గొని ధన వస్తు సేవల రూపంలో మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారని ఈ 9 రోజులపాటు హిమాలయ గురూజీ సహస్తములతో ఈ పది రోజులపాటు 18 హెూమ గుండములతో మహా చండీయాగం జరుగును విశిష్ట పూజా కార్యక్రమాలు అమ్మవారికి విశేషమైన అలంకారాలు ప్రతిరోజు అన్నప్రసాద వితరణ కలదని అమ్మవార్లు ఊరేగింపు మరి నిమర్జనం కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శాంతి ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు పెండ్యాల. పుల్లారావు, డాక్టర్ ఆనంద్ కుమార్, పెండ్యాల. కాశి, మునిరెడ్డి ,పెండ్యాల. మోహన్ రావు, తాత. రమేష్, పెండ్యాల. సురేష్, కనుగండ్ల. కోటేశ్వరరావు, జెట్టి. శ్రీనివాస రావు, రామడుగు. కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చయతాంబూలాల వేడుకలో పాల్గొన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : స్థానిక సాధినేని చౌదరయ్య కల్యాణ మంట పంలో బుధవారం జరిగిన ఏ.ఎస్సై గాజుల వెంకట సుబ్బారావు కుమార్తె పావని- మేజర్ చంద్రకాంత్ ల వివాహ నిశ్చయ తాంబులాల వేడుకలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. కాబోయే నూతన వధూవ రులను ఆశీర్వదించిచారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వైసిపి నాయకులు గ్రంది ఆంజనేయులు, ఇమ్మడి జానకిపతి, ఏవిఎం సుభానీ, గోల్డ్ సుభానీ, పేర్ల శరత్ చంద్ ,వెంకటస్వామి తదితరులున్నారు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి విడదల రజనిని కలిసిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పట్టంములోని పురుషోత్తపట్నంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని ని గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పలు విషయాలుపై మంత్రితో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా రాంబా బును మంత్రి శాలువాతో సత్కరించారు.

# పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వండి





**రాజకీయ నాయకులకు సత్తెనపల్లి డి.ఎస్.పి విజ్ఞప్తి**

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గంలో రాజకీయ పార్టీల నాయకులు ఏదేని కార్యక్రమం నిర్వహించుకోదలిస్తే... తమకు ముందస్తు సమాచారం తప్పనిసరిగా ఇవ్వాలని సత్తెనపల్లి డి.ఎస్.పి, బి ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పలు రాజకీయ పార్టీల నాయకులు గ్రామాల్లో, పట్టణాల్లో ఏర్పాటు చేయదలుచుకున్న కార్యక్రమాలకు పోలీసు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు. తమకు సమాచారం ఇవ్వకుండా నిర్వహించే కార్యక్రమాల వల్ల అటు గ్రామస్తులు, ప్రజలు, ఇటు పోలీసులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. కావున ప్రతి ఒక్క రాజకీయ పార్టీకి చెందిన నాయకులు ముందస్తు పోలీసుల అనుమతి తీసుకొని కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఆయన మరోసారి స్పష్టం చేశారు. పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వడం వల్ల, వినాయక చవితి విగ్రహాల ఊరేగింపులో ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దీపావళి మందులు విక్రయించేవారు ముందస్తు అనుమ తులు తీసుకొని, ప్రభుత్వం నియమ- నిబంధనలు ప్రకారం అమ్ముకోవాలని కోరారు. ఎవరికైనా పెద్ద మొత్తంలో దీపావళి మందులు విక్రయించదలిస్తే తమకు ముందస్తు సమాచారం ఇవ్వాలని డిఎస్పి స్పష్టం చేశారు. ఇటీవల నకరికల్లు గ్రామంలో జరిగిన చోరీ కేసులో సుమారు పాతిక లక్షలు రూపాయల సొత్తును రికవరీ చేసినందుకుగాను ఆవుల బాలకృష్ణను అభినందిస్తూ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సిఐలు ప్రభాకర్ (సత్తెనపల్లి టౌన్), వీరస్వామి( పెదకూర పాడు), అవ్వారు బ్రహ్మం( అమరావతి) పాల్గొన్నారు.

# కారంపూడి పోలీస్ కాంప్లెక్స్ లో సొమ్ముఒక్కడిది సోకుఒకడిది

**పోలీసులకు సైతం శతగోపం పెడుతున్న కాంప్లెక్స్ వేలంపాటదారులు**

**పేరుకేమో ఒక్క గది దానిని రెండు, మూడు గదులుగా విభజన**

**లక్షల్లో అద్దెలు భారీగా సొమ్ముచేసుకుంటున్న వేలంపాటదారులు**

**పోలీస్ కాంప్లెక్స్ వ్యవహారం పై ఎమ్మెల్యే పిన్నెల్లి చొరవ చూపాలని కోరుతున్న కారంపూడి మండల ప్రజలు**



కారంపూడి, మేజర్ న్యూస్: కారంపూడిలోని పోలీస్ కాంప్లెక్స్ వేలంపాటదారులు ఏకంగా పోలీస్ శాఖకే శతగోపం పెడుతున్నారు. దాదాపు ఎనిమిది సంవత్సరాల క్రితం బస్ స్టాండ్ సెంటర్ లోని పోలీస్ శాఖకు సంబంధించిన స్థలంలో అప్పటి ప్రభుత్వం, అప్పటి జిల్లా అధికారులు కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించాలని నిర్ణయించి కాంప్లెక్స్ ను నిర్మించారు. వీటికి వేలంపాట నిర్వహించి అద్దెలకు ఇవ్వటం జరిగింది. పేరుకే వేలంపాటలు అప్పటి టీడీపీ ప్రభుత్వం దాదాపుగా టీడీపీ సానుభూతిపరులకే ఈ కాంప్లెక్స్ గదులను కేటాయించినట్లు సమాచారం. ఈ కాంప్లెక్స్ పాటదారులు పాటపడినవారు ఎవరు కూడా ఈ కాంప్లెక్స్‌లో వ్యాపారాలు పెట్టుకున్న ధాఖలాలు కనిపించడం లేదు అంతేకాకుండా షాపును వేలంపాటలో దక్కించుకున్న పాటదారుడు ఒక షాపును రెండు లేదా మూడు భాగాలుగా విభజించి లక్షల రూపాయలకు అద్దెలకు ఇస్తూ ఏడాదికి లక్షల రూపాయలు సంపాదించి సొమ్ముచేసుకుంటున్నట్లు సమాచారం. పోలీస్ కాంప్లెక్స్ లో ప్రధాన రహదారికి అనుకోని ఉన్న ఒక షాపును అప్పట్లో వేలంపాట ద్వారా తక్కువ ధరలో దక్కించుకొని ఒక్క గదిని మూడు భాగాలు చేసి ఏడాదికి ఏడు నుండి ఎనిమిది లక్షలు వసులు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ షాపింగ్ కాంప్లెక్స్ లో బినామీల రాజ్యం రాజ్యమేలుతుందని చెప్పవచ్చు. అప్పట్లో తక్కువ ధరలకు గదులను దక్కించుకొని ఇప్పుడు వేరేవారికీ ఇచ్చి లక్షలు లక్షలు సంపాదించుకుంటున్న పోలీస్ శాఖ మౌనం వహిస్తుందని చెప్పవచ్చు దాదాపుగా అన్ని ప్రాంతాలలో ఏదైనా ప్రభుత్వనికి సంబంధించిన కమర్షియల్ కాంప్లెక్స్ ప్రతి మూడు లేదా ఐదు సంవత్సరాలకు ఒకసారి మళ్ళీ వేలంపాటలు పెట్టవలసిన పరిస్థితి ఆలా కాకుండా ఎప్పటి నుండో పాత వేలంపాటదారులే యజమానులుగా వ్యవహరిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా ఒక టీడీపీ నాయకుడికి వేలంపాటలో గదిని దక్కించుకున్నట్లు అప్పటి పోలీస్ అధికారులు రికార్డులో వ్రాసి తక్కువ ధరకే గదిని కేటాయించినట్లు కారంపూడిలో ప్రచారం జరుగు తుంది. కారంపూడిలో సహజంగా ఏదైనా వ్యాపారం నిర్వహించాలి అనుకుంటే ఇక్కడ గదుల అద్దెల ధరలు భారీగా ఉండ టంతో మధ్యతరగతి ప్రజలు వ్యాపారాలు నిర్వహించుకోలేని పరిస్థితి నెలకొంది. పోలీస్ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి దళారులు, బినామీల చేతినుంచి కాంప్లెక్స్ గదులకు విముక్తి కలిగించి మళ్ళీ పాటలు పెట్టె విధంగా చర్యలు తీసుకుంటే పోలీస్ శాఖకు మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉందని చెప్పవచ్చు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి కారంపూడి పోలీస్ కాంప్లెక్స్ వ్యవహారం పై స్పందించి బినామీలు దళారుల చేతిలో ఉన్న పోలీస్ కాంప్లెక్స్ గదులను నిజంగా వ్యాపారం చేసుకునే వ్యాపారాస్తులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో బుధవారం జరిగిన మున్సిపల్ మాజీ చైర్మన్ తవ్వా విజయలక్ష్మీ మనుమరాలు ఇందూజ- సత్యకృష్ణ ల వివాహం వేడుకలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు వైసిపి సీనియర్ నాయకులను కలిసి ప్రస్తుత రాజకీయ అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తియ్యగూర ఈశ్వరరెడ్డి తో పాటు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# గింజుపల్లి వీరయ్య మృతికి మర్రి సంతాపం



చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్ : మురికిపూడి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గింజుపల్లి వీరయ్య బుధవారం గుండెపోటు తో స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ వెళ్లి, వారి పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రఘాఢ సంతాపం తెలియజేసారు. మర్రి వెంట సొసైటీ మాజీ అద్యక్షులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, సోమేపల్లి వాసు ,ఇంటూరి ముక్కంటేశ్వర్లు, ఇంటూరి రవిశేఖర్ , ఇంటూరి అశోక్ , రవ్వలకొండ , జమ్మలమడక ఆదిబాబు, ,కొమ్మనబోయిన రమేష్ తదితరులున్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో అద్భుత ఫలితాలు : మంత్రి విడదల రజిని





చిలకలూరిపేట మేజర్ న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్షతో అద్భుత ఫలితాలు వస్తున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి. విడదల రజని తెలిపారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట లోని సుగాలికాలనీలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంత్రి బుధవారం పరిశీలించారు. శబిరానికి హాజరైన రోగులను ఆత్మీయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ఉచిత వైద్య' సేవలు రాష్ట్ర వ్యాప్తంగా స్పెషలిస్ట్ వైద్యుల ద్వారా అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమం కింద రాష్ట్ర వ్యాప్తంగా కోటి 60 లక్షల కుటుంబాలకు వైద్య సేవలు అందజేయటమే లక్ష్యమని చెప్పారు. దాదాపు నాలుగువేల మంది స్పెషలిస్టు వైద్యుల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. జగనన్న 'ఆరోగ్య సురక ద్వారా ఇప్పటి వరకు కోటి 4 లక్షల కుటుంబాలకు వైద్య సేవలు అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమం కింద ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 9,535 వైద్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 20 తేదీ వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కింద 37.42, 489 మందికి ఓపీ సేవలు అందజేశామన్నారు. ఇందులో 71,173 మందికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా మెరుగైన వైద్య సేవల కోసం ఆరోగ్యశ్రీ ప్యానల్ ఆసుపత్రులకు రిఫర్ చేసినట్లు వెల్లడించారు. కేవలం రిఫర్ చేయడంతో సరిపెట్టకుండా వారు చికిత్స చేయించుకొని, ఉచితంగా మందులు తీసుకొని ఇళ్లకు చేరేవరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్రెడ్డి ఆలోచన విధానం నుంచి పుట్టిన అద్భుత పథకం ఇదని తెలిపారు. ప్రభుత్వం ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా 17 మెడికల్ కళాశాలల నిర్మాణం చేపట్టిందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం కూడా ఆమలు చేస్తున్నదని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో ఆరోగ్యరంగం కుదేలైందని విమర్శించారు. అసలు ఆయన పరిపాలన కాలంలో ఆరోగ్య రంగానికి ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదని తెలిపారు. ఆరోగ్య శ్రీ చికిత్సలను కేవలం 1,059 కే పరిమితం. చేశారని. 108 వాహనాలను మూలన పడవేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాసుపత్రుల నిర్మాణం. విస్మరించారని మండి పడ్డారు. వైద్యుల నియామకం చేయలేదని విమర్శించారు. ఇప్పుడు ఆరోగ్య రంగానికి మేలు చేస్తుంటే ఓర్వలేక విమర్శలు' చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో 1059 ఉన్న ఆరోగ్య శ్రీ వైద్య సేవలను జగనన్న. ప్రభుత్వం 3.2517కు పెంచిందని ఇది ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వార్డు కౌన్సిలర్లు వడితే కోట్యానాయక్, రమణిబాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ని కలిసిన నూతన పట్టణ సి ఐ సీతారామయ్య



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డిని పట్టణ నూతన సి.ఐ. గా బాధ్యతలు చేపట్టిన సీతారామయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో బాగంగా గుంటూరు రేంజ్ వి.ఆర్. లో విధులు నిర్వహిస్తూ, చిలకలూరిపేట పట్టణ సి.ఐ గా సీతారామయ్య రావడం జరిగింది. సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజల రక్షణ మరియు భద్రత కొరకు కృషి చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పాటుపడాలని ఎస్పీ సీతారామయ్యకు సూచించారు.

# నైపుణ్యాభివృద్ధి కేసులో బహిరంగ చర్చకు సిద్ధమా?: కనపర్తి




చిలకలూరిపేట మేజర్ న్యూస్ : నైపుణ్యాభివృద్ధి కేసులో సకల శాఖల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో సహా వైకాపా నాయకులు ఎవరితోనైనా బహిరంగ చర్చకు సిద్ధమే అని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు సవాల్ విసిరారు. సెప్టిక్ట్యాంక్ క్లీన్ చేస్తుండగా చనిపోయిన కార్మికుడికి వచ్చిన పరిహారంలో సగం వాటా అడిగిన నీచుడు అంబటి రాంబాబు అని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తికి పవన్కల్యాణ్, లోకేశ్ పేరెత్తే అర్హత ఉందా అని ప్రశ్నించారు. గత సంక్రాంతి రోజు మట్కా, గుండాట, ఇతర జూద క్రీడలు ఆడించి డబ్బులు వసూలు చేసింది అంబటి కాదా? అని దుయ్యబట్టారు. వైకాపా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలనూ వదలకుండా డబ్బులు వసూలు చేసిన ఘనుడు కదా అంబటి అని ఎద్దేవా చేశారు కనపర్తి. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్, నాయకులతో కలిసి కనపర్తి మీడియాతో మాట్లాడారు. మంత్రి అంబటి వ్యవహారశైలి, అవినీతిపై సొంత పార్టీ నాయకులే హైకోర్టును ఆశ్రయించి పిటిషన్ వేసిన సంగతి మరచిపోయారా? అని చురకలు వేశారు. 1989లో ఎమ్మెల్యేగా అయిన తర్వాత మళ్లీ ఎమ్మెల్యేగా గెలవడానికి అంబటికి 30 ఏళ్లు పట్టిందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. నారా భువనేశ్వరి ఎక్కడా రాజకీయాల గురించి మాట్లాడటం లేదని.. చంద్రబాబు అరెస్టు అక్రమమని, దానిపై న్యాయం పోరాటం చేస్తున్నామనే ఆమె తెలిపినట్లు కనపర్తి పేర్కొన్నారు. నిజంగా జగన్రెడ్డికి దమ్ము ధైర్యం, నీతి నిజాయతీ ఉంటే కోర్టులకెళ్లి విచారణ ఎదుర్కోవాలని సవాల్ చేశారు. సీబీఐ, ఈడీ కేసుల్లో జగన్రెడ్డి వాయిదాలకు హాజరైతే శాశ్వతంగా జైలులోనే ఉంటారని.. అతని జీవితం జైలులో పరిసమాప్తం అవుతుందన్నారు. జగన్రెడ్డి ప్రభుత్వంలో అవినీతిపరులు, దుర్మార్గులు బయట తిరుగుతుంటే... నీతిమంతులు జైలులో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ తప్పు చేయకపోతే 40 రోజులైనా చంద్రబాబుకు బెయిల్ ఎందుకు రాలేదని అంబటి అంటున్నారని.. మరి జగన్రెడ్డి 16 నెలలు చంచల్గూడ జైలులో చిప్పకూడు ఎందుకు తిన్నారని ప్రశ్నించారు. చంద్రబాబు 17ఎపై పోరాటం చేస్తున్నారని.. జగన్రెడ్డి జేబు సంస్థ సీఐడీ ద్వారా దొంగ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. నైపుణ్యాభివృద్ధి కేసులో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామంటూ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారని.. వెంటనే తమ పార్టీ నాయకులు వర్ల రామయ్య, పట్టాభి సవాల్ విసిరితే ఇంతవరకూ స్పందించలేదని ఎద్దేవా చేశారు. ప్రపంచంలో ఎక్కడైనా ఆధారాలు లభించిన తర్వాత అరెస్టు చేస్తారని.. రాష్ట్రంలో మాత్రం అరెస్టు చేసిన తర్వాత ఆధారాల కోసం వెతుక్కుంటున్న ఏకైన సంస్థ సీఐడీ అని వెల్లడించారు. భువనేశ్వరి గురించి కొడాలి నాని మాట్లాడితే తన పతనం తానే కొనితెచ్చుకున్నట్లే అని వ్యాఖ్యానించారు. భువనేశ్వరి గురించి రోజా, వంశీ సహా ఎవరు ఏం మాట్లాడినా చరిత్రహీనులుగా మిగలడం ఖాయమన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్ మాట్లాడుతూ అరగంట అనే మంత్రి అంబటికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ భువనేశ్వరిలను విమర్శించే అర్హత లేదన్నారు. పరిపాలన చేతగాక సీఎం జగన్మోహన్ రెడ్డి దగ్గర నుంచి మంత్రుల వరకు బూటకపు మాటలతో మభ్యపెట్టాలని చూస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా తుడుచుపెట్టుకపోవడం ఖాయం అన్నారు. అభివృద్ధి ప్రదాత చంద్రబాబు తోనే రాష్ట్రం బాగుపడుతుందని ఐదు కోట్ల ప్రజల మనసుల్లో ఉందన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు అంబటి సోంబాబు, అబ్దుల్ ఖుమీర్, గంగా శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# ఈనెల 28న శివాలయం మూసివేత

పెదకాకాని మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెదకాకాని లో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఈనెల 28వ తేదీన శనివారం పాక్షిక చంద్రగ్రహణం నేపథ్యంలో ఆలయ స్థానాచార్యుల సూచన మేరకు మధ్యాహ్నం శ్రీ స్వామివారి మహా నివేదన అనంతరం శివాలయాన్ని మూసివేసి ఆదివారం ఉదయం తిరిగి శివాలయం తెరవడం జరుగుతుందని ఆలయ సహాయ కమిషనర్ ఎన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు

# ఈనెల 27న శివాలయం హుండీ లెక్కింపు

పెదకాకాని మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెదకాకానిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమం ఈనెల 27న శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# ఆంజనేయ స్వామికి నేడు అభిషేకాలు



చిలకలూరిపేట రూరల్ మేజర్ న్యూస్ : పట్టణంలోని పొలిరెడ్డి పాలెంలో ఉన్న శ్రీ సిద్ధిబుద్ధి సమేత విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో స్వామి వారి జన్మ నక్షత్రము పూర్వాభాద్ర నక్షత్రములను పురస్కరించుకొని గురువారం ఉదయము 8గంటలకు స్వామివారికి అభిషేకములు అర్చన పూజ మహోత్సవములు జరుపుతున్నట్టు ఆలయ అర్చకులు తెలిపారు. 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమము ఉన్నట్టు తెలిపారు. కావున భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ప్రత్యేక పూజలో పాల్గొన్న మంత్రి రజిని



నాదెండ్ల, మేజర్ న్యూస్ : పట్టణంలోని సాంబశివ నగర్ లో విజయదశమి సందర్భంగా ఏర్పాటు చేసిన పందిరిలోని అమ్మవారికి బుధవారం వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా జరిగిన ప్రత్యేక పూజలలో ఆమె పాల్గొని పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అది పరాశక్తి అయిన అమ్మవారి ఆశీసులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సంక్షేమ ఫలాలు అందరికి అందిస్తున్న జగనన్న ప్రభుత్వం అమ్మవారి ఆశీసులతో తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# తెదేపా కార్యకర్తని పరామర్శించిన శాఖమూరి నారాయణ



తెనాలిటౌన్,మేజర్ న్యూస్: వైసీపీ నాయకులు తెదేపా కార్యకర్తపై మూకుమ్మడిగా దాడి చేయడం దుర్మార్గమని తెదేపా గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు శాఖమూరి నారాయణ అన్నారు.వైసీపీ నాయకుల చేతిలో దాడికి గురైన రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త ఉన్నం సుదీర్ అలియాస్ సన్నీని బుధవారం తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తెదేపా గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు శాఖమూరి నారాయణ(చిన్న) పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ నాయకుల అరాచకాలు పెరుగుతున్నాయని కేవలం తెదేపాకి మద్దతుగా ఉండటాన్ని ఓర్చుకోలేని గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కుమారుడు పినపాటి అఖిల్ దాడి చేయడం దుర్మార్గమన్నారు.ఆయన వెంట తెదేపా నియోజకవర్గ యువత అధ్యక్షుడు రావి కిరణ్ సూర్య తేజ ఉన్నారు.

## అగ్ని ప్రమాదం బాధితులను పరామర్శించిన మంత్రి రజిని



నాదెండ్ల మేజర్ న్యూస్ : పట్టణంలోని బార్నీనగర్ లో ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని కి ఆహుతైన మూడు షాపుల యజమానులు మంత్రి విడదల రజిని బుధవారం పరామర్శించారు. సంఘటన స్థలాన్ని సందర్శించి, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందే ఏర్పాటు చేస్తానన్నారు. అలాగే అన్నివిధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## గూడూరు ఆదిలక్ష్మికి మంత్రి రజిని నివాళులు



నాదెండ్ల, మేజర్ న్యూస్ : పట్టణంలోని పండరిపురం లోని పైల్వాన్ సాంబయ్య సతీమణి గుడూరి ఆదిలక్ష్మి ఇటీవల మృతి చెందారు. వారి చిత్రపటానికి బుధవారం మంత్రి రజిని పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# ప్రజా సమస్యలపై ప్రచార భేరి



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రచార భేరి కార్యక్రమం బుధవారం జరిగింది ముస్తఫా కంపెనీ లూదరగిరి సుందరయ్య కాలనీలోప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నవంబర్ 15 వరకు మండలంలో ప్రచార భేరి కార్యక్రమం కరపత్రాలు పంపిణీ గ్రూప్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు శివాజీ తెలిపారు ఈ సందర్భంగా నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదా విభజన హామీలు విశాఖ ఉక్కు అమరావతిలోనే రాజధాని కర్నూలు హైకోర్టు విజయవాడ విశాఖ బెంచీలు అందరికీ నాణ్యమైన ఉచిత విద్య వైద్యం మంచినీరు భూమిలేని వ్యవసాయ కూలీలకు కౌలు రైతులకు రెండు ఎకరాల భూమి ప్రతి ఒక్కరికి పక్కా గృహం ఇంటి పట్టా గతంలో స్వీకరించిన ఖాళీ భూములలో పరిశ్రమలు లేదంటే రైతులకు తిరిగి ఇవ్వడం అసలు పట్టాదారులకు అసైన్డ్ భూములపై హక్కు కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు నివాస ప్రాంతాలలోనే ఇండ్లకు పట్టాలు కొత్త కాలనీలకు ఆధునిక సౌకర్యాలు నిరుద్యోగ భృతి రాష్ట్రంలో ఐటి సినీ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు అసంఘటితరంగా కార్మికులకు కనీస వేతనం 26,000 సంక్షేమ చట్టం కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులర్ రేషన్ ప్రభుత్వ ఉద్యోగాలు మహిళ రక్షణ మద్యపాన నిషేధం పోలవరం నిర్వాసితులకు పునరావసం అందరికీ సంక్షేమం రైతులకు గిట్టుబాటు ధర ప్రతి ఎకరాకు సాగునీరు కవులు రైతులకు గుర్తింపు కార్డులు సామాజిక న్యాయం ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులకు మహిళలకు వికలాంగులకు ఉచిత ప్రయాణం స్థానిక సంస్థలకు నిధులు ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయడం వంటి వివిధ సమస్యలపై ప్రజలను చైతన్యపరిచి నవంబర్ 15వ తేదీన విజయవాడలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు శివాజీ తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల మండల కమిటీ సభ్యులు సత్యనారాయణ, బాబురావు, సాంబయ్య రాఘవయ్య సుందరయ్య కాలనీ వాసులు నాగేశ్వరావు రామకృష్ణారావు జానకి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు తెదేపా కార్యకర్తని పరామర్శించిన శాఖమూరి నారాయణ తెనాలిటౌన్,మేజర్ న్యూస్:వైసీపీ నాయకులు తెదేపా కార్యకర్తపై మూకుమ్మడిగా దాడి చేయడం దుర్మార్గమని తెదేపా గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు శాఖమూరి నారాయణ అన్నారు.వైసీపీ నాయకుల చేతిలో దాడికి గురైన రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త ఉన్నం సుదీర్ అలియాస్ సన్నీని బుధవారం తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తెదేపా గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు శాఖమూరి నారాయణ(చిన్న) పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ నాయకుల అరాచకాలు పెరుగుతున్నాయని కేవలం తెదేపాకి మద్దతుగా ఉండటాన్ని ఓర్చుకోలేని గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కుమారుడు పినపాటి అఖిల్ దాడి చేయడం దుర్మార్గమన్నారు.ఆయన వెంట తెదేపా నియోజకవర్గ యువత అధ్యక్షుడు రావి కిరణ్ సూర్య తేజ ఉన్నారు.


# గ్రామ స్వరాజ్య సాధనకు సీఎం జగన్మోహన్ రెడ్డి కృషి

**జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి**





పెదకాకాని మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు ప్రజల ముంగిటకు చేరువ చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు చేరువ చేయాలని గ్రామాలలో సచివాలయ వ్యవస్థను పటిష్టం చేయడానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని అనమర్లపూడి గ్రామంలో ప్రభుత్వం చే నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ భవనాలను కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చేయడం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని వాటి ద్వారా రైతులకు సాగుకు సంబంధించిన అన్ని సలహాలు సూచనలు యాజమాన్య పద్ధతులు భూ సమస్యలు వెనువెంటనే పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు అనమర్లపూడి గ్రామానికి కోటి 40 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు తుళ్ళి మిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సహకారం మరువలేనిదని అన్నారు ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్యలను సైతం అధికారులతో సమన్వయం చేసుకొని ఎమ్మెల్యే చొరవతో సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని ఆయన తెలిపారు కార్యక్రమంలో జడ్పిటిసి జ్యోతి గ్రామ సర్పంచ్ సుభాషిని పలువురు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## కల్యాణ మంటపం పనులను పరిశీలించిన వైసిపి నాయకులు



చిలకలూరిపేట, రూరల్ మేజర్ న్యూస్ : పట్టణంలోని పురుషోత్తమ పట్నంలో నూతనంగా నిర్మించనున్న టీటీడీ వారి వెంకటేశ్వర స్వామి కల్యాణ మంటపం పనులను బుధవారం వైసిపి నాయకులు విడదల కుమారస్వామి, విడదల గోపినాద్, పరిశీలించారు. జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మురికిపూడి నారాయణ శర్మ, బైరా కృష్ణ, బండ్ల శ్రీనివాసరావు, కూనపురెడ్డి నాగభూషణం, విడదల కోటయ్య, కూనపురెడ్డి నాగు తదితరులు వున్నారు.

## విద్యార్థి అదృశ్యం - ఆందోళనలో స్కూల్ యాజమాన్యం



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పట్టణంలోని విజ్ఞాన భారతి స్కూల్ లో పదో తరగతి చదువుతున్న మారెళ్ళ నాగపూర్ణ ప్రభు (17) బుధవారం ఉదయం అదృశ్యమయ్యాడు. స్వగ్రామం ఉప్పలపాడు నుంచి విద్యార్థి ప్రభు ఉదయం స్కూల్ కి వచ్చాడు. తరువాత పెన్ను కొనుగోలు చేసినందుకు బయటికి వచ్చాడు. తర్వాత తిరిగి స్కూల్ కి వెళ్లలేదు. కాగా విద్యార్థి ప్రభు చెవిటివాడు, మూగవాడని స్కూల్ వారు తెలిపారు. విద్యార్థి ఆచూకీ తెలిసినవారు చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు గాని, తండ్రి హనుమంతరావు 8121291344, 9849758071, కాకతీయ స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ 9966078940 నెంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.